ఆగ్రహంతో గౌతమ్ అణువణువు మండి పోతోంది. నెల క్రితం భార్య చేతికి అయిదు వందలు ఇచ్చాడు దాచిపెట్టమని. ఇప్పుడా డబ్బుతో అవసరం వచ్చి అడిగితే అడుగుదామంటె మొహమాటం. ఆకలి పేగుల్ని మెలితిప్పేస్తుంటే భార్య మీద

# కలహం

'స్రవంతి'




పట్టుచీర కొనుక్కున్నానని కులుకుతూ చెప్తుంది. చెల్లెలి పెళ్ళికయిన అప్పు సగమయినా తీరక తను సతమతమవుతున్నాడు. మనం అతి సామాన్యులం. ఆకాశానికి కోరికల నిచ్చెన వేయక వున్నదాంతో తృప్తిగా జీవించడం నేర్చుకోవాలని ప్రతి నిత్యం చిలక్కి చెప్పినట్లు చెప్తూనేవున్నాడు బాధ్యత ఎరిగిన గృహిణి అయితే ఇలా చేస్తుందా? డబ్బు కళ్ళజూడగానే ముందువెనుకలు చూడకుండా చీరకొనేయడమేనా? ఇప్పుడు ఉన్నపళంగా అంత డబ్బు ఎక్కడనుంచి తేవడం?

కోపంతో మండిపడ్తూ అభోజనంగా ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

లంచవర్లో అందరూ టిఫిన్ బాక్సులు తెరచి టిఫిన్ మెక్కుతుంటె సీరియస్‌గా ఫైలు చూస్తున్నట్లు నటిస్తూ తన సీట్లోనే కూర్చుండిపోయాడు. అసలే ఆకలికి తాళలేదేమో శోషవచ్చేలాగుందతడికి. కాంటీనుకి వెళదామంటే పొద్దున కోపంలో పర్సు మరచిపోయి వచ్చేశాడు. ఎవరినయినా

కోపం రెట్టింపయింది. ఎలాగో అయిదు గంటలయింది. ఆఫీసునుంచి బయట పడ్డాడు. రోజూ చేతిలో మల్లె పూలతో హుషారుగా వెళ్ళేవాడు. ఆ రోజు చిటపటలాడుతూ ఇంట్లోకి అడుగుపెట్టాడు. లోపల పేము కుర్చీలో కూర్చుని ఉన్న తండ్రిని చూడగానే అతడి మొహంలో విసుగు కోపం మంత్రించినట్లు మాయమయింది.

"ఎప్పుడొచ్చారు నాన్నా?" ఆప్యాయంగా అడిగాడు.

"నేనొచ్చి ఇలా కూర్చున్నాను. నువ్వొస్తున్నావు. నువ్వేమిటి అలా నీరసించిపోయావు. ఆఫీసులో పని ఎక్కువయిందా?" అని కొడుకుని పరామర్శించి. "అమ్మాయ్. రేణూ. అబ్బాయి వచ్చాడు. చూడు." అని కోడల్ని కేకేశారు.

రేణుక రెండు ప్లేట్లలో సమోసాలు. కాజూ పకోడీలు తెచ్చి పేము టీపాయ్ మీద ఉంచి. "తీసుకోండి మామయ్యా!" అంది.

గౌతమ్ భార్యను చూశాడు.

ఆమె కళ్ళల్లో దైన్యం చూసి అతడి మనస్సులో కాఠిన్యం కొద్దిగా తగ్గింది.

తండ్రీ కొడుకులు మాట్లాడుతూ టిఫిన్ తిన్నారు. తండ్రి రాకుంటె ఎంత ఆకలిగా ఉన్నప్పటికి గౌతమ్ టిఫిన్ ప్లేటుకేసిఅసలు కళ్ళెత్తి చూసి వుండేవాడు కాదు. ఇప్పుడు తండ్రికోసం అన్నట్లు కోపాన్ని దిగ మ్రింగి తనకెంతో ఇష్టమయిన సమోసాలు. పకోడీలు మామూలుకంటె ఎక్కువే తినేశాడు

కాఫీ తాగాక బలరామయ్యగారు. "ఇహ నేను వస్తానర్రా. కోర్టు పనిమీద వచ్చాను. మిమ్మల్ని చూసిపోదామని ఇలా వచ్చాను" అని లేచారు.

గౌతమ్ వున్న టౌనుకి పది మైళ్ళ దూరాన వున్న గ్రామంలో అతడి తల్లి దండ్రుల నివాసం.

"ఎప్పుడొచ్చినా కాళ్ళమీద తడి ఆరకుండా బయలుదేరి వెళ్ళిపోవాలా మామయ్యా?" నిష్ఠురంగా అంది రేణుక.

"ఏం చేయనమ్మా. నేను వెళ్ళకుంటె మీ అత్తయ్య ఒక్కత్తి కష్టపడుతుంది."

"పద్మ ఉందిగా. ఒక్కరోజు ఎలాగో సర్దుకుంటారు." అని ఒక విధంగా బలవం




తంగా మామగారిని ఆపుచేసింది రేణుక. గౌతమ్‌కి కోపం వస్తే ఒక పట్టాన శాంతించడు. అతడిని ప్రసన్నం చేసుకోవడం అంత సులభం కాదని ఆమెకు తెలుసు. మామగారు ఉంటే ఆయన కోపమైనా భర్త తనతో మామూలుగా ఉండవచ్చునన్న ఆశాభావంతో మామగారి ప్రయాణం ఆపు చేసింది.

ఆమె ఆంతర్యం పసిగట్టాడు గౌతమ్. లోలోపల నవ్వుకున్నాడు.

తండ్రీ కొడుకులు మాట్లాడుతూ ఆరుబయట కూర్చున్నారు.

"మామయ్యా. వంటయింది. లేచి స్నానం చేయండి. మళ్ళీ చల్లారిపోతే మీకు బాగుండదు" రేణుక అంది.

మాటలు చాలించి లేచారు తండ్రీ కొడుకులు. ఇద్దరికీ కొసరి కొసరి వడ్డించింది రేణుక.

ముద్ద ముద్దకు కోడలి వంటను మెచ్చుకుంటూ తృప్తిగా భోంచేశారు బలరామయ్య గారు. గౌతమ్ కూడా సుష్టుగా భోంచేశాడు. రేణుక వదనం వికసించింది. తనూ భోంచేసి వంటిల్లు సర్ది మామగారికి పక్కవేసి ఆయన పడుకున్నాక గోడగడియారం పది గంటలు కొట్టుండగా గదిలోకి అడుగు పెట్టింది.

ఆమె రాకకోసం అసహనంగా ఎదురు చూసున్న గౌతమ్ ఆమె గదిలోకి అడుగు పెట్టగానే నిద్ర నటించసాగాడు.

రేణుక వెళ్ళి పక్కనే పడుకుని మీద చెయ్యివేస్తూ. "అప్పుడే నిద్రా?" అంది గోముగా. ఆమె చేతిని విసిరికొట్టి అటు తిరిగి పడుకున్నాడు గౌతమ్.

పొద్దున్నుండి గుండెల్లో అణచిపెట్టుకున్న దుఃఖం ఏడుపురూపంగా బయటికి తన్నుకు వచ్చేసింది రేణుకకు. దిండులో మొహం దాచుకుని వెక్కివెక్కి ఏడ్వ సాగింది. ఆమె దుఃఖం చూసి విచలితుడయాడు గౌతమ్. దగ్గరికి లాక్కుంటూ. "ఛ. ఏమిటిది. పిచ్చిదాన్లా? ఊరుకో!" అన్నాడు లాలనగా.

"మీరు నామీద ఉంచిన నమ్మకం వమ్ము చేశాను. నన్ను క్షమించండి" వెక్కుతూ అంది రేణుక.

"నువ్వే నన్ను క్షమించాలి. కోరికలు నిగ్రహించుకోమని హితబోధలు చేయడమే తప్ప పెళ్ళయి ఇన్నాళ్ళయినా ఒక్క జాకెట్టుముక్క కొనిపెట్టలేదు. నీ అంతట నువ్వే కొనుక్కుంటే ఇంత రభసచేశాను." ఆమె వెన్ను నిమురుతూ లాలనగా అన్నాడు గౌతమ్. "లేదండీ. నేను తప్పుచేశాను. మన స్థితిగతు లెటువంటివో తెలిసికూడా ఇరుగమ్మ పొరుగమ్మలతో పోటీపడి ఖరీదయిన చీరకొని మిమ్మల్ని చిక్కుల్లోకి తోశాను...." "జరిగిందేదో జరిగిపోయింది. మరోసారి ఇలాంటి బాధ్యతా రహితమయిన పనిచేసినాకు కోపం తెప్పించకు" అవకాశం జారవిడుచుకోకుండా భార్యకు హితబోధ చేశాడు గౌతమ్.

ఆ రాత్రి అనురాగ వర్షంలో తడిసిపరవశించారు ఇద్దరూ.

తృప్తిగా భర్త గుండెలమీద తలపెట్టి పడుకున్న రేణుకకు ఈనాటి మాధుర్యానికి పరోక్షంగా తన మామగారే కారణం అనిపించి ఆయన పట్ల కృతజ్ఞతతో హృదయం నిండిపోగా. "మామయ్యకు థాంక్స్ చెప్పాలండీ!" అంది

ఆమె ముంగురులు సవరిస్తూ. "ఎందుకో?" అన్నాడు గౌతమ్.

"సాయంత్రం మామయ్య రాకుంటె కొండెక్కి కూర్చున్న మీరంత సులభంగా దిగి వచ్చేవారేనా? ఈ రాత్రి ఇంత మధురంగా గడిచేదేనా?"

"ఊరికే థాంక్స్ చెప్పడం కాదు. పండంటి మనవడినిచ్చి మరీ థాంక్స్ చెప్పాలి!" చిలిపిగా అన్నాడు గౌతమ్.

ఎర్రబడిన మొహం అతడి గుండెల్లో దాచేసుకుంటూ. "పొండి!" అంది గారాబంగా రేణుక. ఆమెను మరింతగా తనకేసి హత్తుకుని తృప్తిగా నిద్రకుపక్రమించాడు గౌతమ్.

(క. ఒప్పిలి అప్పన్.రాసిన ఒక తమిళ కథకు స్వేచ్ఛానుసరణ.) ✳

